RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 280 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం, 28 - ఫిబ్రవరి 2024

# జీనోమ్ వ్యాలీ ఫేజ్-2 పై

# సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



త్వరలో హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రెండవ ఫేజ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైటెక్స్ లో హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ బయో ఏషియా 2024 సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్సెలెన్స్ 2024 అవార్డుకు ఎంపికైన నోబెల్ బహుమతి గ్రహిత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్.సెమెంజాను సీఎం అభినందించారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సెమెంజాకు అవార్డును అందించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'మూడు వందల ఎకరాల్లో రూ.2000 కోట్ల పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. లక్ష కోట్ల పెట్టుబడులతో పది ఫార్మా విలేజీలను ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. దీంతో మౌలిక సదుపాయాలతో పాటు ఔత్సహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. 5 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సెక్టార్లలో ఈ ఫార్మా విలేజ్ లను ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఒక గంట ప్రయాణ దూరంలోని అత్యంత సమీపంలో వీటిని ఏర్పాటు చేస్తున్నందున ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలందరికీ ఎంతో సదుపాయంగా ఉంటుంది' అన్నారు.కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలున్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న బయోఏషియా సదస్సు కీలకంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. బయోసైన్స్ రాజధానిగా హైదరాబాద్ నేడు యావత్ మానవాళికి ఒక భరోసాగా నిలిచిందని అన్నారు. వైరస్ భయాలను ధీటుగా ఎదుర్కోగలమనే నమ్మకాన్ని హైదరాబాద్ కలిగించిందని, ఇప్పుడు ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడు వ్యాక్సిన్లలో ఒకటి హైదరాబాద్ లోనే ఉత్పత్తి అవుతోందని గుర్తు చేశారు.ఆరోగ్య భద్రత విషయంలో ప్రపంచంలోని అందరి సమస్యలు ఒకేలా ఉన్నాయని కోవిడ్ నిరూపించిందని, అయితే సమస్యల పరిష్కారాలను కూడా మనం కలిసికట్టుగానే సాధించాలని సీఎం సూచించారు. ఒక్క బయో సైన్సెస్ లోనే కాదు, ఐటీ–సాఫ్ట్ వేర్, రీసెర్చ్, స్టార్టప్ రంగాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ ను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతర్జాతీయ, దేశీయ సంస్థలు ఇక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన అనుకూల వ్యవస్థలను బలోపేతం చేశామన్నారు. చిన్న స్టార్టప్ లు, పెద్ద కార్పొరేట్ కంపెనీలకు వారధిగా నిలిచే ఎంఎస్ఎంఈ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. "మీరు నింగిలోని తారల వద్దకు చేరాలని కలలు కంటే.. మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్లే రాకెట్ లా మా ప్రభుత్వం పనిచేస్తుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు భారీ స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. ఏటా 5కోట్ల డోసుల వ్యాక్సిన్ల ఉత్పత్తే లక్ష్యంగా ప్రఖ్యాత టకేడా సంస్థ ఇక్కడి బయోలాజికల్–ఈ సంస్థతో కలిసి హైదరాబాద్ లో తయారీ కేంద్రం నెలకొల్పడాన్ని స్వాగతించారు.

## కేరళలో రెండు అంకెల సీట్లు గెలుస్తాం: ప్రధాని మోదీ



తిరువనంతపురం: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో బీజేపీకి రెండు అంకెల సీట్లు వస్తాయని ప్రధాని మోదీఅన్నారు. సెంట్రల్ స్టేడియంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళ ప్రజల మనోభావాలను, ఆశయాలు నిజం అయ్యేలా చర్యలు తీసుకోవడం తన గ్యారెంటీగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేరళ రాష్ట్రాన్ని తమ పార్టీ ఎన్నడూ ఓటు బ్యాంకు రాజకీయాలతో చూడలేదని ఆయన తెలిపారు.2019లో బీజేపీ ఓట్ల శాతం రెండు అంకెలు దాటిందని, ఇక 2024లో బీజేపీ రెండు అంకెల సీట్లను గెలుచుకోబోతోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్ల టార్గెట్‌తో పనిచేస్తున్న బీజేపీకి కేరళ కూడా భాగస్వామ్యం అవుతుందని ప్రధాని మోదీ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకున్నా.. కేంద్ర సర్కారు కేరళకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. సీపీఎం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఢిల్లీలో ఆ పార్టీతోనే పొత్తు పెట్టుకుంటున్నట్లు ఆయన ఆరోపించారు.

## గగన్‌యాన్ వ్యోమగాములు వీళ్లే..



**ఆ నలుగుర్ని పరిచయం చేసిన ప్రధాని మోదీ**

తిరువనంతపురం: ఇస్రో తన గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం వ్యోమగాములకు శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిష్టాత్మక మిషన్‌కు ఎంపికైన వ్యోమగాములను ఇవాళ ప్రధాని మోదీ దేశానికి పరిచయం చేశారు. ఇస్రో కీర్తిని చాటే ఆ నలుగురి పేర్లను ఆయన ఇవాళ ప్రకటించారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో గగన్‌యాన్ మానవ యాత్రకు ఎంపికైన వ్యోమగాముల వివరాలను వెల్లడించారు.

# మనం చేసిన మంచి పనులు చెప్పండి



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో సీఎం జగన్ మరింత దూకుడు పెంచారు. ఇవాళ ఆయన అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మంగళగిరిలో పార్టీ నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మొత్తం 175 నియోజకవర్గాలకు చెందిన నాయకులు, ముఖ్యనేతలు సమావేశమై రాబోయే ప్రచారానికి అవసరమైన వ్యూహాలు, సందేశాలపై చర్చించారు. ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయాల్సిన ఆవశ్యకత, రాజకీయాల్లో విశ్వసనీయత ఆవశ్యకత, ప్రతిపక్ష నేత చంద్రబాబుతో ఉన్న వైరుధ్యం వంటి కీలక అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు హామీలు నెరవేర్చడం, సంక్షేమ పథకాలు అందించడంలో పార్టీ ట్రాక్ రికార్డును వైఎస్ జగన్ గుర్తు చేశారు. విశ్వసనీయత, పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని, 99 శాతం హామీలను నెరవేర్చామని, విద్య, సంక్షేమం, పాలన సహా వివిధ రంగాల్లో గణనీయమైన మార్పులు, మెరుగుదల తీసుకువచ్చామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కుల, ఆర్థిక స్థితిగతులకు అతీతంగా అన్ని కుటుంబాలకు ప్రయోజనాలు అందేలా చూడటం, వివక్ష, అవినీతి లేకుండా సంక్షేమాన్ని అందించడానికి పార్టీ అంకితభావంతో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నమ్మకమైన, సంక్షేమ దృక్పథంతో పార్టీని నిలబెట్టడం, తమ విజయాలను ప్రదర్శించడం, భవిష్యత్తుపై తమ దార్శనికతను వివరించడం ద్వారా వైఎస్సార్సీపీకి మద్దతు కూడగట్టడమే ఈ సమావేశం లక్ష్యం.యుద్ధానికి సిద్ధమైన వైసీపీ%ా% గ్రౌండ్ లెవల్‌లో కార్యకర్తలను సన్నద్ధం చేస్తోంది. అభివృద్ధి– సంక్షేమ పథకాలను గడప గడప చేర్చినట్టే.. ప్రతీ ఓటును ఒడిసి పట్టేలా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తోంది వైసీపీ హైకమాండ్. మంత్రులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, రీజినల్ కోఆర్డినేటర్లతో పాటు 175 నియోజకవర్గాల నుంచి 2 వేల 7వందల మంది మండలస్థాయి నేతలు కూడా జగన్ కీలక సలహాలు, సూచనలు ఇచ్చారు.అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో సీఎం జగన్ మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే ఆయన సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇసుక వేస్తే రాలనంత జనం వస్తూ వైసీపీ సభలను హోరెత్తిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు సభలు, సమావేశాలకు పరిమితమైన జగన్ గెలుపు వ్యూహాలపై కసరత్తులు చేస్తున్నారు. ఏపీలో ప్రధాన పార్టీలు పొత్తులతో వెళ్తుండగా సీఎం జగన్ మాత్రం ఎలాంటి పొత్తు లేకుండా ఎన్నికల బరిలో దిగుతుండటం ఆసక్తి రేపుతోంది.

# హైలైట్స్

## మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్



వాస్తవ తెలంగాణ న్యూస్: ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేరుస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభయహస్తం గ్యారెంటీల్లో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని చెప్పారు. సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. అందులో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పథకాలను సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధి విధానాలు రూపొందించారని చెప్పారు.ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్లు తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనం అన్నారు. సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి చెపా–

## రాష్ట్రంలో 8 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీ

వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖలో పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 8 మంది ఐఎఫ్ఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పోలవరం విషయంలో ఏపీ సర్కార్ సీరియస్‌గా లేదు.. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీలో ఎన్నికల క్యాంపెయిన్ మొదలుపెట్టిన బీజేపీ. భారత్ రైజింగ్ పేరుతో విశాఖ వేదికగా మేధావుల సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో మన దేశాన్ని నెంబర్ వన్ చేయాలనే లక్ష్యంతో బీజేపీ పనిచేస్తుంటే.. ఉత్తర, దక్షిణ భారత్ పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. అవినీతికి కాంగ్రెస్ అమ్మలాంటిదంటూ మండిపడ్డారు రాజ్‌నాథ్‌సింగ్. ఆ తర్వాత విజయవాడ వెళ్లిన రాజ్‌నాథ్ సింగ్%ా%పార్టీ కోర్ కమిటీ సమావేశంలో రాబోయే ఎన్నికలపై కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని బీజేపీ నేతలు, కార్యకర్తలకు సూచించారు. ఆ తర్వాత ఏలూరులో జరిగిన కార్యకర్తల సమ్మేళనంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఏపీలో బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు ఆయన. 'ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే నాకు విశ్వాసం కలుగుతోంది. ఏపీలో బీజేపీ అధికారంలోకి రాకుండా ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదు అని నాకు అనిపిస్తోంది.' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# లక్ష్మారెడ్డి కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం లక్ష్మారెడ్డి కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనను భారీ మెజారిటీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. కాలనీ సమస్య ఏది ఉన్న తాను దగ్గరుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. లక్ష్మారెడ్డి కాలనీవాసులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ మేకల హనుమంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి, గోనె అర్జున్ రెడ్డి బింగి భరత్,కాలనీ వాసులు తదితరు పాల్గొన్నారు.

# ఫెవికాల్ చాంపినెస్ క్లబ్ ఆధ్వర్యంలో హోమ్ కు టీవీ వితరణ, నిత్యవసర సరుకుల పంపిణీ





**-పాల్గొన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**

హబ్సిగూడ, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ):వెంకట్ రెడ్డి నగర్ ఫెవికాల్ ఛాంపినెస్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ తో కలిసి రామ్ శంకర్ నగర్ లోని మమత ఓల్డ్ ఏజ్ హెూం లో టీవీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి మాట్లాడుతూ ఫెవికాల్ కంపెనీ వారి ఉత్పత్తులు వాడే కార్పెంటర్ సోదరుల ద్వారా సమాజ సేవ చేయాలని ఉద్దేశంతో వారికి ఆర్థిక సాయం అందించి ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు కార్పెంటర్ సోదరులతో చేయించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సమాజంలో మా వంతు సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఇలాంటి అవకాశం అందించిన ఫెవికాల్ కంపెనీకి రుణపడి ఉంటామని కోరారు ,అదేవిధంగా ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఉండే వృద్ధులకు నిత్యవసర వస్తువులు కొబ్బరి నూనె, జండూబామ్, బాదంపాలు , బిస్కెట్ ప్యాకెట్ చాక్లెట్ అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెవికాల్ కంపెనీ రీజినల్ మేనేజర్ అజయ్ ఠాకూర్ ,ఇంచార్జ్ ఫిరోజ్ అర్జున్, ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకురాలు భారతి కమలాకర్, క్లబ్ సభ్యులు మారేపు రవి ,పోలాస కనకా చారి విశ్వనాధుల రామకృష్ణ, నరసింహచారి, ధనుంజయ్, కటకమోజు సతీష్, వేమనూరి వేణు చారి, బాలు, లింగం, తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్లకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






మల్లాపూర్, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ):పాస్టర్లకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.మల్లాపూర్ ఎన్ టి ఆర్ నగర్ బండ భాయ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పాస్టర్స్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ 5 వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫాస్టర్స్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ 5 వ ఏటా అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఎప్పుడు అందుబాటులో ఉంటానని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఫాస్టర్స్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ ,కమిటీ ప్రెసిడెంట్ తిమోతి ,సామ్యూల్ ,రంగారావు, సురేష్ పాల్, అదం రాజ్, దిద్యన్, రతనరజ్, తిమోత్, వర్తమానికులు దొడ్లవిల్సన్ , సందేశ్ లు పాల్గొన్నారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ - 2024



**మూడు రోజుల మ్యాచ్ ల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**-రాచకొండ మిషనరీ తరుణ్ జోషి**

**-ఉప్పల్ స్టేడియంలో మార్చి ఒకటి నుండి మూడు రోజుల పాటు రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు**

ఉప్పల్, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ):ఫిబ్రవరి 17 వ తేదీన ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 క్రికెట్ పోటీలలో భాగంగా మార్చి 1వ తేదీ నుండి 3 వ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరగనున్న టీ-20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు మరియు ఏసిపిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ శ్రీ తరుణ్ జోషి మాట్లాడుతూ, ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ , ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, ఎస్బి ఏసిపి శ్రీధర్ రెడ్డి, మల్కాజిగిరి ఏసిపి పురుషోత్తం రెడ్డి, కుషాయిగూడ ఎసిపి నరేష్ రెడ్డి, ఏసీపీ నరేందర్ గౌడ్, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి మరియు బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మీర్ పేట్ డివిజన్ లో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**-పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు**

మౌలాలి, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ):మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్, కృష్ణానగర్ కాలనీలలో సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే , డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. ఆయా కాలనీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే , కార్పొరేటర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ రూప, వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ స్రవంతి, వర్క్ ఇనస్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ వేణుగోపాల్, సంక్షేమ సంఘ నాయకులు సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, వెంకన్న, నర్సింహా, బాలరాజు, కుమార్ గౌడ్, అశోక్ రెడ్డి, బాలరాజు, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, రంగు ప్రసాద్, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, శివాజీ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి మరియు ఆయా కాలనీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా







**-ప్రొఫెసర్ కోదండరాం**

హైదరాబాద్, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ):హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని తెలంగాణ జన సమితి







అధినేత ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, చాలాకాలంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే అంశంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో కొంత సానుకూలంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, ముఖ్యంగా చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఒకటి రెండు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, తిరిగి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమస్య సానుకూలంగా పరిష్కారం జరిగే విధంగా త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంపై తనవంతు కృషి చేస్తానని అన్నారు. హైదరాబాద్ జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) డి.రమాదేవి మాట్లాడుతూ, తమ శాఖ తరఫున జర్నలిస్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. 2008 లో స్థాపించిన ఈ సొసైటీ లోని సభ్యులందరూ బాధ్యతగా ఉండాలని, సొసైటీ బైలా చట్టం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి పిల్లి రాంచందర్, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, వీరేశం, సీనియర్ జర్నలిస్టులు పులిపలుపుల ఆనందం, షోయబుల్లాఖాన్, బీఆర్ కే మూర్తి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, ఫిబ్రవరి 27 ( వాస్తవ తెలంగాణ ): ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి ని కలిసి ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గం లో నీటి సమస్య రాకుండా చూడాలని ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలగు పనులకు సంబంధించిన విషయాలు ఎమ్మెల్యే చర్చించారు.సానుకూలంగా స్పందించిన ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, గ్రేటర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు సాయిజన్ శేఖర్ జల మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో కనెక్టెడ్ కేర్ సేవలు

**ఇకపై రోగుల ఆరోగ్య పరిస్థితులపై నిరంతరాయ పర్యవేక్షణ, 24 గంటల సంరక్షణ.**
**వార్డు వెలుపల నుండి కూడా రోగి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునే నూతన టెక్నాలజీ.**
**రోగి ఆరోగ్య క్షీణతను ముందుగానే గుర్తించి.**
**వైద్యులను అప్రమత్తం చేయనున్న నూతన టెక్నాలజీ**
**నూతన టెక్నాలజీ వల్ల రోగి ఆరోగ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడే అవకాశాలు.**



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :నెల్లూరులోని అపోలో



స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కనెక్టెడ్ కేర్ సేవలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. వార్డు వెలుపల నుండి కూడా రోగి ఆరోగ్య పరిస్థితి, ఆరోగ్య క్షీణత, రోగి ఆరోగ్య స్థిరత్వాల గురించి తెలుసుకుని, రోగి కోలుకునేందుకు వీలుగా ఈ కనెక్టెడ్ సేవలను అపోలో యాజమాన్యం ప్రారంభించింది. గతంలో వార్డు లో ఉండే రోగిని 24 గంటలూ వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. వారి ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఏవైనా అనుకోని మార్పులు సంభవిస్తే తక్షణమే సంభందిత వైద్యులను అప్రమత్తం చేసే వారు. ఈ ప్రక్రియ మొత్తానికి కొద్ది సమయం పట్టేది. అయితే తాజాగా ప్రవేశపెట్టిన కనెక్టెడ్ కేర్ సేవలతో రోగి ఆరోగ్య పరిస్థితి క్షీణించడానికి ముందే రోగికి అనుసంధానం చేసిన %ూఆ% టెక్నాలజీ ద్వారా వైద్యులను అప్రమత్తం చేస్తుంది. దీంతో ఆరోగ్య పరిస్థితి క్షీణించడానికి ముందే వైద్యులు రోగి వద్దకు చేరుకుని వైద్య సేవలను ప్రారంభించే అవకాశం ఉంది. దీని ద్వారా రోగిని ప్రాణాపాయం నుండి కాపాడే పరిస్థితులు గణనీయంగా పెరుగుతాయి. ఈ కెనెక్టెడ్ సేవలు ఇప్పటికే 20 అపోలో యూనిట్లలో 1250 పడకలకు అనుసంధానం చేసి ఉన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితులు రియల్ టైంలో తెలియజేయడమే కాకుండా, రోగి ఆరోగ్య స్థితిలో వచ్చే మార్పులను ఈ టెక్నాలజీ ముందుగానే గుర్తించి వైద్యులకు చేరవేస్తూ మంచి ఫలితాలను ఇస్తుండటంతో నెల్లూరు అపోలో యూనిట్ లో కూడా ఈ సేవలను ప్రారంభించారు. కనెక్టెడ్ కేర్ సేవల ప్రారంభం సందర్భంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో మంగళవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ ఈ నూతన టెక్నాలజీ ద్వారా 24 గంటలూ రోగి ఆరోగ్య స్థితిగతులను రియల్ టైంలో వైద్యులకు అందడంతో పాటూ అవాంతరాలను ముందుగానే ఈ %ూఆ% టెక్నాలజీ అంచనా వేసి వైద్యులను అప్రమత్తం చేస్తుందని చెప్పారు. దీని ద్వారా తాము ముందుగానే అప్రమత్తమయ్యి రోగికి సంభందిత వైద్య సేవలు అందించేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. ఈ నూతన టెక్నాలజీ ద్వారా ఎక్కువ శాతం రోగులు కోలుకునే అవకాశం ఉందన్నారు. అలాగే సమావేశంలో పాల్గొన్న చీఫ్ నెఫ్రాలజిస్ట్ మరియు ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ ఏకె. చక్రవర్తి మాట్లాడుతూ ఈ టెక్నాలజీ ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలు వస్తాయని, రోగులు కూడా సంతృప్తి చెందుతారని చెప్పారు. హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ ఈ కనెక్టెడ్ కేర్ ప్రోగ్రామ్ ఎంతో అమూల్యమైందని అన్నారు. ఈ సేవల వల్ల రోగులు అత్యుత్తమ సంరక్షణలో ఉంటారని పేర్కొన్నారు. ఈ నూతన సాంకేతికతను ప్రవేశపెట్టినందుకు అపోలో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అపోలో హాస్పిటల్ నెల్లూరు యూనిట్ హెడ్ బాలరాజు కూడా పాల్గొన్నారు.

# నేను సిద్ధం అంటున్న మేకపాటి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :తాడేపల్లి లోని సీకే కన్వెన్షన్ హాల్లో సీఎం అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా జే సి ఎస్ కోఆర్డినేటర్లు రీజనల్ కోఆర్డినేటర్లు సమావేశం నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో సహా పలుకు నాయకులు పాల్గొన్నారు

# ఉదయగిరిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆడిట్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా రిజిస్టర్ మార్కెటింగ్ ఆడిట్ అధికారి సి ఆర్ హరి వర్మ తనిఖీలు నిర్వహించారు క్రయ విక్రయాలపై నమోదైన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రయవిక్రయాల పట్ల సిబ్బంది తీసుకోవాల్సిన తగుచూచనలు సలహాలను తెలియజేశారు కార్యాలయానికి వచ్చే క్రయవిక్రయదారులతో సత్స్ సంబంధాలు కలిగి ఉండాలన్నారు

# రైతుల కోసం బిజెపి నాయకుల ప్రయత్నం సఫలం





**పాడేరు చెరువుకు నీటిని విడుదల చేసిన అధికారులు**
**హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు**


చేజర్ల ఫిబ్రవరి 27 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) చేజర్ల మండలం పాడేరు గ్రామంలో చెరువుకు నీరివ్వకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ పాడేరు చెరువు క్రింద సాగవుతున్న వరి పైరుకు నీరు అందక ఎండిపోతుంటె తక్షణమే నీటిని విడుదల చేయాలని లేదంటే సోమశిల దక్షిణ కాలువకు 24వ ఫీడర్ కెనాల్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వ హిస్తామని బిజెపి నాయకులు గతంలో అధికారులను హెచ్చరించడం జరిగింది. అయినా అధికారులు స్పందించక పోవడంతో మంగళవారం రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు గొల్లపల్లి బొగ్గలవారి కండ్రిక రైతులు బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ ఉపాధ్యక్షులు కుంకు బాలయ్య నాయుడు కాలపు బుజ్జి రెడ్డి చేజర్ల మండల అధ్యక్షుడు గుండాల విజయభాస్కర్ రెడ్డి మండల సెక్రటరీ తేళ్ళ ప్రతాప్ రెడ్డి నారాయణ రెడ్డి రామానాయుడు మహేష్ భద్రయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. చివరకు ఆంజనేయ రెడ్డి నారాయణ రెడ్డి రెగ్యులేటర్ ఎత్తి కాలువకు నీరు వదిలారు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పరిశీలించిన విపిఆర్, కోటంరెడ్డి



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :వైసిపికి గుడ్ బై చెప్పిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మార్చి 2వ తేదీనా తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. ఆ రోజు నెల్లూరు కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో భారీ ఎత్తున చేరిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. స్వయంగా ఆయనే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించనున్నారు. ఈ నేపద్యంలో మంగళవారం విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదికను ఏ విధంగా తీర్చిదిద్దాలో వారు పలు సూచనలు చేశారు. చేరిక కార్యక్రమానికి వేలాది మంది తరలివస్తారని, కన్వెన్షన్ సెంటర్ బయట కూడా కుర్చీలు వేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు.

# ఉదయగిరి పోలింగ్ బూతులు పరిశీలించిన ఆర్ ఓ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో క్రీడా మైదానంలో ఉన్న పోలింగ్ బూతులు స్ట్రాంగ్ రూములు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తాసిల్దార్ నెహ్రూ బాబులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ముందస్తుగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరుగుదొడ్లు నీటి వసతి తదితర ఏర్పాట్లు పరిశీలించామన్నారు

# ఊటుకూరు బ్రహ్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఐ ఏ.ఎస్ అధికారి నాగసాయి సూరి**
**(పరవస్తు చిన్నయ్య సూరి మనవడు)**

నెల్లూరు.(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :విద్యాసంస్థల అధినేత బి.బీ.ఆర్ పౌండర్ ఊటుకూరు బ్రహ్మారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఐ ఏ.ఎస్ అధికారి నాగసాయి సూరి.(ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సి.బి.సి మినిష్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్) (పరవస్తు చిన్నయ్య సూరి మనవడు) పేర్కొన్నారు. నెల్లూరు పట్టణంలోని దనలక్ష్మి పురం నెల్లూరు రూరల్ పరిదిలోగల. బి.బీ.ఆర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన స్కూలులో కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు కుటుంబసభ్యులు తో ఏర్పాటు చేసిన ఈ కాంస్యవిగ్రహము ఆవిష్కరణకు నాగాసాయి సూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి నాగరాజు శర్మ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా నాగసాయి సూరి మాట్లాడుతూ ఊటుకూరు బ్రహ్మారెడీ చిన్న స్థాయి నుండి వచ్చి ఆర్థికంగా ఎదిగి విద్యాసంస్థలు ప్రారంభించడం ఎంతో హర్షణీయమన్నారు ఒక్క విద్యాసంస్థలు కాక ఆధ్యాత్మిక సేవలలోకూడా పాల్గొని పట్టణంలో రూరల్ ప్రాంతాలలో పలు దేవాలయాలు నిర్మించిన ఘనత ఆయనదే అన్నారు. వందమంది విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఈ. విద్యాలయాలు నాలుగువేల విద్యార్థులతో నడుస్తున్నాయన్నారు బ్రహ్మారెడ్డి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని తాను చదువుకోకపోయిన తన పిల్లలను మంచి విద్యాలయాల్లో చదివించేటప్పుడు తన కు మనసులో పడిన కోరిక ఈ విద్యాలయ రూపకల్పనకు 1995 లో శ్రీకారం చుట్టారన్నారు అలంకరణ కోసం విగ్రహాలుఅలంకరణ కోసం ధనవంతులు కోసం. పెట్టుకోవడం కాదని అలా అయితే నెల్లూరు పట్టణంలో గొంది గొందిన అనేక విగ్రహాలు ఉన్నాయన్నారు బ్రహ్మారెడ్డి మహోన్నత వ్యక్తి కాబట్టి ఆయన విగ్రహం ఏర్పాటు చేసి ఈ రోజు తన చేతులు మీదుగా ఆవిష్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగిందన్నారు. మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వవిప్ సి.వి.శేషారెడ్డి మాట్లాడుతూ కొందరు డబ్బులు కోసం విద్యాసంస్థలు నడుపుతున్నారని బ్రహ్మారెడ్డి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి కాబట్టి వేలాది మంది చదువుకునేందుకు విద్యాసంస్థలు ఏర్పాటుచేసి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా పెరు తెచుకున్నారన్నారు తన కుమారుడు




ఊటుకూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ కుటుంబసభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు రఘురామ ముదిరాజ్ బ్రహ్మారెడ్డి అభిమానులు ఆయన స్నేహితులు బి.బీ.ఆర్ విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు ఎంతో మంది పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని మేయర్ కు వినతి




మేడిపల్లి - వాస్తవ తెలంగాణ: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ కాకతీయ నగర్ మరియు ధరణి కాలానీలలో నెలకొన్న భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ కే.సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ అధ్యక్షులు భాగ్య లక్ష్మి,ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ....నగర ప్రజలకు మౌళిక సదుపాయల కల్పనే లక్ష్యంగా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజి మరియు ఇతర నిర్మాణ పనులు ప్రణాళిక బద్ధంగా చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల ఆనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,కాకతీయ నగర్ జనరల్ సెక్రటరీ యాదగిరి,ధరణి కాలనీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసు నాయక్, సందీప్, బద్రునాయక్, వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని ఉదయగిరి గ్రంధాలయం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరిలో లక్ష లరూపాయలు వ్యాయామంతో నిర్మించిన నూతన గ్రంథాలయం ప్రారంభానికి నోచుకోలేదు పురాతన భవనంలో కొనసాగుతున్న ఈ గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది ఇటీవల ప్రభుత్వము 45 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది అయితే భవనం పూర్తయి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు దీంతో పాఠకులు పాత భవనంలోనే వెల్లబుచ్చుతున్నారని

# ఆరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తా : మైనంపల్లి హన్మంతరావు

కాంగ్రెస్ పార్టీలో చేరిన: పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అరు నెలల్లో బీఅర్ఎస్ పార్టీ నీ నామ రూపాలు లేకుండా చేయడమే లక్ష్యం అని దాని కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేస్తామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంగళవారం రోజు మనోహరబాద్ తూప్రాన్ మండలాల బీఆర్ఎస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు , వారికి మాజి ఎమ్మెల్యే లు మైనంపల్లి హన్మంతరావు, నర్సారెడ్డి, లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 300 మంది పార్టీలో చేరారు పదెండ్లల్లో బీఅర్ఎస్ పార్టీ చేసిన అక్రమాలు అన్యాయాలు వచ్చే అరు నెలల్లో కక్కిస్తమని మైనంపల్లి హన్మంతరావు అన్నారు ,మెదక్ ఎంపి టికెట్ వచ్చిన రాకున్నా కాంగ్రెస్ పార్టీ బీఅర్ఎస్ పార్టీ నీ బొంద పెట్టే వరకు నిద్రపోనని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నిర్వహిస్తారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ



కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, తో పాటు చెట్ల గౌరరం మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి గౌడ్, మాజీ ఎంపీటీసీ ర్యకల కృష్ణ గౌడ్ ,నరేన్ రెడ్డి, జావేద్ పాషా, మన్నే దర్మేందర్ , గణేష్,చుట్టూ మండల గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి,గడ్డి వెంకటేశ్ యాదవ్ , బక్క రమేష్, నాగరాజు, మల్లారెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే యాదయ్య కౌన్సిలర్లన్నీ బీఆర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వెళ్ళమనడం ఎంతవరకు సమంజసం

**కాంగ్రెస్ యూత్ లీడర్ మోత్కుపల్లి మహిపాల్ యాదవ్**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : చేవెళ్ల ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్య 2014 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బీఫామ్ తీసుకొని గెలిచి బిఆర్ఎస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని శంకర్పల్లి మండల కొండకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ ప్రశ్నించారు? మంగళవారం విలేకరులతో మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే యాదయ్య శంకర్పల్లి మున్సిపాల్టీకి చెందిన చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన విషయం అందరికి తెలిసిందే. బిఆర్ఎస్ పార్టీ నుండి కొంత మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన విషయం విధితమే. కౌన్సిలర్ల పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఎమ్మెల్యే యాదయ్య అనడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే యాదయ్య కూడా అప్పట్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లయితే, ఇప్పుడు కౌన్సిలర్లు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసేవారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యాదయ్య ప్రెస్ మీట్ లు పెట్టి కౌన్సిలర్లు రాజీనామా చేయమనడం అనేది సిగ్గుచేటని మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ తెలిపారు.



# హైకోర్టు న్యాయమూర్తికి మరకత శివాలయ ఆహ్వానం: దయాకర్ రాజు

శంకర్పల్లి వస్తావు తెలంగాణ న్యూస్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జి రాధా రాణిని మంగళవారం మరకత శివాలయం ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ ధూపాటి దయాకర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం న్యాయమూర్తికి 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ చిత్రపటాన్ని చైర్మన్ దయాకర్ రాజు అందజేసి, ఆలయ చరిత్రను వివరించి, ఆలయానికి ఆహ్వానించారు. సమయం చూసుకొని తప్పకుండా చందిప్ప మరకత ఆలయాన్ని దర్శించుకుంటానని న్యాయమూర్తి రాధా రాణి పేర్కొన్నారు.



# అంగన్వాడి టీచర్లకు యూనిఫాం చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం నాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు యూనిఫామ్ చీరలు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే స-ునీత లక్ష్మారెడ్డి హాజరై చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు పిల్లలకు చేస్తున్న సేవలు ఎంతో అద్భుతమని అన్నారు. రోజు




పాలు, గుడ్లు అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడిల వల్ల పౌష్టికాహారం లోపం లేకుండా పిల్లలు పెరుగుతున్నారని అన్నారు. అంగన్వాడి భవనం లేని చోట ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి భవన నిర్మాణానికి కృషి చేసా-మని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీలకు పంపిస్తున్నందున టీచర్లు, ఆయాలు పిల్లల పట్ల ఆటపాటలతో శ్రద్ధతో జాగ్రత్తగా చూసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హేమ భార్గవి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీమోద్దీన్ చిలిపి చెడు ఎంపిటిసి వినోద, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, నాయకులు సత్యం గౌడ్, సూరారం నర్సింలు, షేక్ హుస్సేన్, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేడు శంకర్పల్లి మండల వైస్ ఎంపీపీ ఉప ఎన్నిక: చేవెళ్ల ఎన్నికల అధికారి డిఎల్ పిఓ సతీష్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్పల్లి మండలం వైస్ ఉపఎన్నిక నేడు బుధవారం జరగనుంది. ఉప ఎన్నిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరగనుందని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం ఉప ఎన్నిక ఏర్పాట్లను చేవెళ్ల డిఎల్ పిఓ సతీష్ తో కలిసి ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఉదయం 11 గంటలకు ఉప ఎన్నిక జరుగుతుందని ఎండిఓ పేర్కొన్నారు. ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఎన్నికలలో పాల్గొంటారు. ఇటీవల మిర్జాగూడ ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ కురుమ రాములమ్మ మరణంతో ఉప ఎన్నిక జరగనుంది.

# ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను కలిసిన నూతన ఎమ్మార్వో



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం: సంగారెడ్డి జిల్లా మండలం ఎమ్మార్వో దేవదాస్ నూతనంగా 10 బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఎమ్మార్వో గారికి సూచించారు

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్మూర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ కి వినతి పత్రం

ఆర్మూర్ ఫిబ్రవరి 27,వాస్తవ తెలంగాణ న్యూస్ :బుధవారం నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో బస్సు సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆర్మూర్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పృధ్వి రాజ్ గౌడ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు మాట్లాడుతూ.....లి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నా నేపథ్యంలో ఆర్మూర్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్దకు అందుబాటులో ప్రభుత్వ బస్సు సౌకర్యాలు ఉండేలా చూడాలని మరియు పిప్రి ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు కోసం స్పెషల్ బస్సు వేయించాలని డిపో అసిస్టెంట్ మేనేజర్ ని కోరడం జరిగిందన్నారు అలాగే పరీక్ష కేంద్రాల్లో సరైన సౌకర్యాలు, మంచినీటి సౌకర్యం, ఫ్యాన్స్ ఏర్పాటు, ప్రతి పరీక్ష సెంటర్లలో మెడికల్ బృందాలు ఏర్పాటు చేయాలని



ప్రభుత్వ డాక్టర్లని కోవడం జరిగిందన్నారు పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల అధ్యక్షులు జవహర్ సింగ్ పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా: అకోలా నాందేడ్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం మాసంపల్లి శివారులో సర్వీస్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం లో ముగ్గురు మృతి మృతి చెందగా మరికొందరు గాయపడ్డారు. రోడ్డు పక్కన కారు ఆపి నిల్చున్న ముగ్గురిని అటుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాగా గాయపడ్డ వారిని ఆసుపత్రిని తరలించారు. మృతి చెందిన వారిలో ముగ్గురు జోగిపేట వాసులుగా తెలిసింది జోగిపేట పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు వాజిద్, విక్రమ్, అది అక్కడికక్కడే మృతి చెందారు పక్కనే నిలిచి ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి జోగిపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# మార్చి మూడున జరిగే ప్రజాపంద విలీన సభను జయప్రదం చేయండి


కూసుమంచి వాస్తవ తెలంగాణ :తెట్టెలపాడు మార్చి 3 న జరిగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా విలీన బహిరంగ సభ ,మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తెట్టెలపాడు గ్రామం లో మోటార్ సైకిల్ ప్రదర్శనను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి కొండ మీది నరసయ్య ఎర్ర జెండా ఊపి ప్రారంభించారు. యూనిటీ మహాసభలు విప్లవకారుల ఐక్యతను కోరుతూ మార్చి 3 ,4 ,5 తేదీలలో ఖమ్మంలో జరుగు ఆల్ ఇండియా మహాసభలను దేశంలో 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విప్లవకార్లంతా ఐక్యమై దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దించాల్సిన అవసరం ఉందని అన్నారు. విప్లకారుల ఐక్యత కోరుతూ ప్రజాపంథా మాసు లైన్ ఈ దేశానికి దిక్సూచిగా నెలనుందని అన్నారు. మోటార్ సైకిల్ ప్రదర్శన తెట్టెలపాడు. పిండిప్రోలు. చింతలపాలెం. బిసరాసపల్లి. రమణ తండా. తిరుమలాయపాలెం. కొక్కిరేణి. ఎర్రగడ్డ. గోపాలపురం. తిమ్మక్కపేట. తాళ్లచెరువు. బీరోలు. బంధం పల్లి. బచ్చోడు. బచ్చోడు తండా. రాజారం. పైనంపల్లి. కాకరవాయి. జుపెడ. హస్నాబాద్. సుబ్లేడు. దమ్మాయిగూడెం. కేశవపురం. తిప్పారెడ్డిగూడెం. రాకాసితండా




తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు రేపాకుల శివలింగం. సోమనపల్లి వెంకటేశ్వర్లు. తిమ్మిడి హనుమంతరావు. ఎడ్లపల్లి నవీన్. ఆరేంపుల వెంకన్న. గొడుగు విజయ్. పులిగుజ్జు వెంకటస్వామి. కొత్తపల్లి వెంకట్ రెడ్డి. వెన్నబోయిన శ్రీనివాస్. పసలాది వెంకన్న. అరుణోదయ పాలేరు డివిజన్ కార్యదర్శి కత్తుల మల్లయ్య. పి వై ఎల్ నాయకులు ఉన్నవ్ నరేష్. పరిక పల్లి మధు. పి డి ఎస్ యు నాయకుడు శ్రీకాంత్. పి వీరబాబు. తదితరులు

# సంగారెడ్డి జిల్లా: 52 కేంద్రాలు, 36 వేల 153 మంది విద్యార్థులు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం:సంగారెడ్డి జిల్లాలో 52 కేంద్రాలు 36.153 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ కీలకము. ఇన్నాళ్లు తరగతి గదిలో పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులకు పరీక్షా సమయం ఆసన్నమైంది వార్షిక పరీక్షలకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు అని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటులపై సమీక్ష నిర్వహించి నారు. పరీక్షలు సజావుగా నిర్వహించాలని అధికారులు జారీ చేశారు పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పంపేది లేదని కలెక్టర్ గారు అధికారులకు సూచించారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.



# ఆర్మూర్ లోని పలు వార్డుల్లో పర్యటించిన

## -ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ ఫిబ్రవరి 27, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో గల 8, 9వ వార్డులలోపలు సమస్యలపై పర్యటించి ,త్వరలోనే పరిష్కరిస్తామని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవి గౌడ్, ఆకుల రాము, కోనపత్రి కాశిరాం, అర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చరణ్ రెడ్డి, శ్యాం గౌడ్, తవ్వన్న, ఎస్ .గంగాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, ఆకుల ప్రశాంత్, లకారం నరేష్, నటరాజ్ పోచంపెట్ వంశీ, ప్రసాద్, యోగిత్ రెడ్డి, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వైన్ ఫ్లూ నివారణకు పందులకు ఉచిత టీకాల పంపిణీ

అర్మూర్, ఫిబ్రవరి 27, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలో గల పశు వైద్య శాలనందు స్వైన్ ఫ్లూ నివారణ కోసం పందులకు ఉచిత టీకాల పంపిణీ చేయడం జరిగింది. పందుల నుండి మనుషులకు కొన్ని రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున మనుషుల ఆరోగ్యరీత్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పందులకు స్వైన్ ఫ్లూ ఉచిత టీకాలను పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణ పరిధిలోని 98 పందులకు ఉచిత టీకాలు ఇవ్వడం జరిగిందని ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు . పట్టణ పరిధిలో పందుల యజమానులు ఎవరైనా ఉంటే ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు .అలాగే పాడి రైతుల సౌకర్యార్థం నిజామాబాద్ లోని వ్యాధి నిర్ధారణ కేంద్రం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చేసి పశువుల నుండి వివిధ రకాల వ్యాధుల నిర్ధారణ కొరకు రక్త నమూనాలను సేకరించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ జియావుద్దీన్ ,అసిస్టెంట్ డైరెక్టర్ బస్వారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ రోజా శ్రీ ,పవన్ మల్లేష్ ,పందుల యజమానులు దాసరి పోశెట్టి ,వనం రాజు, దాసరి సాయిలు ,వనం వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాపోలు లింగస్వామి నియామకం

ఎల్ బీ నగర్, ఫిబ్రవరి, 27: వాస్తవ తెలంగాణ, న్యూస్ ప్రతినిధి:తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మెట్రో ఉదయం సీనియర్ జర్నలిస్టు ఆర్టీ ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి ని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఎల్ బీ నగర్ చంపాపేట్ లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టుల సమావేశాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు మేడ వరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం రాష్ట్ర, జిల్లాల స్థాయి కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు.ఈ సందర్బంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంతోపాటు జర్నలిస్టుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యత, భరోసా సంక్షేమం కోసం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం లక్ష్యంగా పని చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు.తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లో సభ్యులు గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలు జిల్లాల జర్నలిస్టులు, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




# పౌర సరఫరాల అధికారిని కలిసిన గ్రేటర్

## హైదరాబాద్ ఆర్టిఐ రక్షక్ ఇంచార్జ్ పగాడల దేవయ్య

హైదరాబాద్ ఫ్రీబ్రవరి 27, వాస్తవ తెలంగాణ, ప్రతినిధి :ఆర్టిఐ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి పగడాల దేవయ్య. లేబర్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ పౌరసరఫరాల అధికారిని బి చెన్నయ్య ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది లేబర్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అన్యాయాల గురించి చర్చించడం జరిగింది. చైన్నయ్య మాట్లాడుతూ హైద్రాబాద్ లేబర్ డిపార్ట్మెంట్ సమాచార కొరకు ఎప్పుడైనా కలవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి పగడాల దేవయ్య. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జూంపాల మన్నెం. తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ లో డయల్ యువర్ కార్యక్రమం

**ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో మంగళవారం ఒక ప్రకటనలో ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ....ప్రకారం బుధవారం రోజున ఖేఢ్ ప్రాంతీయ ఆర్టీసీ ప్రయాణికులకు సమ్యసలు మరియు ఆర్టీసీ మెరుగైన సేవలు,పలు అంశాలపై తెలుసుకోవడానికి బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ కార్యక్రమం నిర్వహించినట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య పేర్కొన్నారు.అనంతరం ఫోన్ నెంబర్ 9959223170 కు సంప్రదించాల్సిన సూచించారు.




# చంద్రశేఖర్ ఆజాద్ ను యువకులు ఆదర్శంగా తీసుకోవాలి




కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్ :చంద్రశేఖర్ ఆజాద్ ను యువకులు ఆదర్శ%శీ%గా తీసుకొని ఉద్యమించాలి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వెన్నులో వణుకుపుట్టించి, దేశ ప్రజా విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన విప్లవ వీర కిషోర%శీ% చంద్రశేఖర్ ఆజాద్ పోరాట వారసత్వం, ఆయన నడిచిన మార్గమే నేటి యువతకు, దేశ ప్రజలకు, రైతులకు ఆదర్శం అని చంద్రశేఖర్ ఆజాద్ మార్గంలో పయనించినపుడే అన్ని రకాల దోపిడీ, పీడనల నుండి సామాజిక అసమానతల నుండి విముక్తి కలుగుతుందని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ అన్నారు ఈ రోజు ఖమ్మం న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యోజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ ఫోటోకి నివాళులర్పించటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటీష్ వాడి దోపిడీ, దౌర్జన్యాలు, దేశ సంపదను దోచుకుపోవడం, ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను కాలరాసే దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురువు, సుఖ్ దేవ్ లతో పాటు చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటీష్ పరాయి పాలన అంతం కోసం, ప్రజల విముక్తి కోసం పోరాడిన తీరు అద్భుతం అని అన్నారు. నేటి యువత చంద్రశేఖర్ ఆజాద్ అడుగుజాడల్లో నడుస్తూ నేడు దశాబ్ద కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న హిందూత్వ, మనువాద ఫాసిస్టు, ప్రజా, రైతు, కార్మిక, యువత వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ఆర్ ఎస్ ఎస్, బీ జే పీ మతోన్మాద మోడీ ప్రభుత్వాన్ని కూలదయాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం (%జూఎశ్రీ%) జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన, మల్టీ నేషన్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న మోడీని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకుని దేశ విముక్తి కోసం పోరాడాలని, దేశ రైతాంగానికి గతంలో మోడీ ఇచ్చిన అనేక హామీలలో ముఖ్యమైనది కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతున్న రైతుల పట్ల అమానుషంగా, అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ, రైతులపై రకరకాల నిర్బంధపు చర్యలకు పాల్పడుతూ, రైతులను హత్యలు చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ యువత ఉద్యమించాలని, రైతులకు, ప్రజలకు అండగా ఉండాలని, రైతులు సాగిస్తున్న న్యాయమైన పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం %ర్ూ% జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్ జిల్లా సహాయ కార్యదర్శి బేతంపూడి నాగరాజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, కాసిం, %ఎ%.ప్రకాష్,పాముల మోహన్ రావు,%జూశీఎ% జిల్లా కార్యదర్శి వై జానకీ శుభహాన్ తదితరులు పాల్గొన్నారు

# పెర్కిట్ - కోటార్మూర్ గ్రామంలో నూతనంగా 8 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసిన "-డిఈఈ"



ఆర్మూర్ ఫిబ్రవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్ : పెర్కిట్ - కోటార్మూర్ గ్రామంలో గత ఆరు నెలల నుండి నూతనంగా 8 ట్రాన్స్ఫార్మర్లను "డి ఈ ఈ" సిహెచ్ హరిచంద్ మరియు "ఏ డి ఈ" రాజేశ్వర్, "ఏ ఈ" భాస్కర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, లైన్మెన్ రవి నాయక్, లైన్మెన్ సత్యనారాయణ నూతన ట్రాన్స్ఫార్మర్ యొక్క పనులను పరిశీలించడం జరిగింది. అనంతరం డి ఈ ఈ సిహెచ్ హరిచంద్ మాట్లాడుతూ ఓవర్ లోడ్ ట్రాన్సఫర్మర్ ఉండటం వలన కొత్త ట్రాన్సఫార్మర్ పెట్టడం, గత 6 నెలల నుండి పెర్కిట్లో 8 ట్రాన్సఫార్మర్లు పెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎండాకాలంలో ప్రజలకు కరెంటు విషయమై ఎటువంటి ఇబ్బంది రాకూడదని ముందస్తుగా ఓవర్ లోడ్ ఉన్నటువంటి ప్రాంతంలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగిందని కన్స్యూమర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మా యొక్క కరెంటు డిపార్ట్మెంట్ సిబ్బంది అహర్నిశలు కష్టపడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డి ఈ ఈ హరిచంద్ మరియు ఏ డి ఈ రాజేశ్వర్ మరియు ఏ ఈ భాస్కర్ ప్రసాద్ ఆధ్వర్యంలో లైన్ఇన్సపెక్టర్ యాదగిరి , లైన్మెన్ రవి నాయక్ , లైన్మెన్ సత్యనారాయణ, జూనియర్ లైన్మెన్ అరుణ్ కుమార్, జూనియర్ లైన్మెన్ అరుణ్ గౌడ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన స్నేహానికి మరణము లేదు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: స్వచ్ఛమైన స్నేహానికి మరణం లేదు స్నేహితుడు మృతికి చలించి పోయిన తోటి స్నేహితులు తిరుమలాయపాలెం సమాజంలో ఎంతోమంది జన్మిస్తుంటారు మరణిస్తుంటారు కానీ బాల్యం నుండి కలిసి చదువుకున్న విద్యార్థులు పదవ తరగతి వరకు కలిసిమెలిసి స్నేహంగా ఉండి అనంతరం వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన స్నేహితులు బాల్యంలో చదువుకున్న స్నేహితుడు మృతి చెందాడని తెలుసుకొని చెల్లించిపోయారు పిండిప్రోలు గ్రామానికి చెందిన మీగడ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పిండిప్రోలు జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ లో 1983-84 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తన స్నేహితుడు మృతి చెందాడని తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 సంవత్సరాల అవుతున్న తన స్నేహితుడు మృతిని తెలుసుకొని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు ఉద్యోగాల్లో వ్యాపార రంగాల్లో స్థిరపడ్డ స్నేహితులు కలిసి మల్లయ్య కుటుంబ సభ్యులను ఓదార్చే మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మల్లయ్య కుటుంబానికి 11500 రూపాయల నగదు బియ్యం నిత్యవసర సరుకులు అందించి ఎల్లప్పుడూ మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో ఇలాంటి స్నేహితులు ఉండటం అరుదు వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ప్రస్తుత యువత మీద ఉంది ఆర్థిక సాయం అందించిన వారిలో దొండేటి సురేష్, బోర్లే లక్ష్మీనారాయణ, దొండేటి కిషోర్, కొంపల్లి నాగేశ్వరావు, కమ్మ కోమ్మటి రమ దేవి, కరుణాకర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 10న ఛలో నాగపూర్!

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :అఖిలభారతహౌశ్రుపులా?హౌఆర్ఎస్ఎస్/ భాజపా మహిళలపై అణచివేతలకు ఫాసిస్టు వ్యతిరేకహౌప్రజా సదస్సును విజయవంతం చేయండి! ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ భాజపా ని ఓడించండి!, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ లను మరియు లౌకికవాదాన్ని కాపాడుకుందాం! సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్హౌఆధ్వర్యంలో, 10 మార్చి 2024న నాగ్‌పూర్ (మహారాష్ట్ర)లో కార్పోరేట్– ఆర్ఎస్ఎస్ ఫాసిజానికి వ్యతిరేకంగాహౌ అఖిలభారత ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సదస్సునుహౌఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ నిర్ణయించింది.హౌఈ సదస్సుదేశంలోనే అన్ని విప్లవ వామ పక్ష లౌకికవాద ప్రజాస్వామ్య పార్టీలను ఆహ్వానించటమైనది. ''ఆర్ ఎస్ ఎస్ –బీజేపీ ని ఓడించండి,ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మరియు లౌకికవాదాన్ని కాపాడుకుందాం" వంటి కేంద్ర నినాదాలతో సదస్సు/సమ్మేళనం నిర్వహించబడుతున్నది. సమావేశ స్థలం: బారిస్టర్ రాజాభౌ ఖోబ్రగడే హాల్, సిద్ధార్థ్ నగర్, కమతి రోడ్, నాగ్‌పూర్, మహారాష్ట్ర., ప్రపంచంలోనే అతిపెద్ద మరియు పురాతనమైనహౌదీర్ఘ చరిత్ర కలిగిన ఫాసిస్ట్ సంస్థహౌఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో, రెండు నెలల తర్వాత జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లోహౌభాజపా గెలిస్తే, అదానీ వంటి అత్యంత అవినీతిపరులైన కార్పొరేట్ సంస్థల దోపిడీతో హిందూ రాష్ట్రాన్ని సృష్టించబోతోన్నది.ఇక్కడ అమానుష మను స్మృతినిహౌనియమలు చేయడం, బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడం ద్వారాహౌమనుస్మృతిని భారత రాజ్యాంగంగా ప్రకటించబడుతుంది. మనుస్మృతి ప్రకారం, పేద శ్రామికులు, దళితులు, అణగారిన, గిరిజనులు, మహిళలు, ఇతర వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలందరికీహౌఒక వైపు రామ మందిరం/కృష్ణ జన్మభూమి పేరుతో హిందూ మత అవమానమీయమైన ఉప మానవ హోదా ఇవ్వబడుతుంది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం హిందూ రాష్ట్ర ప్రాజెక్టునుహౌఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్–హౌభాజాపా నిర్విరామంగా కొనసాగి–స్తున్నప్పుడు, దేశ ప్రజలకు నేడు కొన్ని ప్రశ్నలు మిగిలి ఉన్నాయి.హౌఉదాహరణకు, 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా పేదరికం, ఆకలి, నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం గత 10 సంవత్సరాలలో బిజెపి విశ్వ గురువు నరేంద్ర మోడీ అమృత్‌కాల్‌లో ఎందుకు పెరిగిపోయాయని దేశ ప్రజలు అడగకూడదా?.హౌహర్యానాలోని నూహ్ నుండి మణిపూర్ వరకు ద్వేషం మరియు విభజన యొక్క విషపూరిత కలుపు మొక్కలను ఎందుకు నాటారు?హౌప్రజల జీవనోపాధి సమస్యలను విస్మరించి, రామమందిరం పేరుతో దేశవ్యాప్తంగా ఎందుకు మత ఉన్మాదం సృష్టించారు?హౌదేశంలోని సామాన్య శ్రామిక ప్రజలు కరోనా కాలంలో ఎలాంటి ఉపశమనం లేకుండా వీధుల్లో పురుగుల లాగా చనిపోతుంటే, దేశ ప్రజల జీవన విధానం నాశనమవుతున్నప్పుడు, అదానీ అంబానీ వంటి కార్పొరేట్ల ఖజానా ఎలా పొంగిపొర్లుతుందో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందా?హౌలేదా? రైతులు, యువకులు, మహిళల సంక్షేమం గురించి మాట్లాడే బీజేపీ ప్రభుత్వం తిండి, బట్టలు, నివాసం వంటి సమస్యలపై పోరాడుతున్న రైతులు, కూలీలు, దళితులు, గిరిజనులు, విద్యార్థులు, మహిళలు, మైనార్టీల పట్ల ప్రత్యేకించి ముస్లింల పట్ల ఎందుకు వివక్షగా వ్యతిరేకంగా వ్యవహరిస్తోన్నది?హౌమైనార్టీలు దళితులు గిరిజనులు మొత్తం దేశానికి



పాల్పడే అనేక మంది మైసోజెనిక్ మరియు నేరస్థులకు ఎందుకు రక్షకుడుగా వ్యవహరిస్తున్నారు? బిజెపి నకిలీ జాతీయవాదం యొక్క మత్తుమందుని ఎందుకు వ్యాపింపజేస్తున్నారు? మరియు ప్రజాస్వామ్య ఉద్యమానికి చెందిన వ్యక్తులను దేశద్రోహం పేరుతో తప్పుడు ఆరోపణలు చేసి జైలులో ఎందుకు పెడుతున్నారు?హౌదేశం మొత్తం మీద నలుగురిలో ముగ్గురికి సరిపడా ఆహారం దొరకడం లేదు.హౌభావ ప్రకటనా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత విషయంలో భారతదేశం ప్రపంచంలోనే చివరి స్థానంలో ఉంది, ఎందుకు ఈ విధంగా భారతదేశం ఉంది?హౌఈ ప్రశ్నలన్నింటికీ సమాధానంగా, బీజేపీ ఉన్మాదం సృష్టిస్తూనే మరోవైపు మానవ హక్కులు, రాజ్యాంగం, రిజర్వేషన్ హక్కులు, లౌకికవాదం మొదలైన వాటిని తుంగలో తొక్కడంలో నిమగ్నమై ఉంది.మొత్తమ్మీద చూస్తే స్వాతంత్ర్య పోరాట వారసత్వం నుంచి సంక్రమించిన విలువలు అంతరించిపోతున్నాయి.చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి తొత్తులుగా, తొత్తులుగా పనిచేసిన వారి పాలనలో దేశంలోని సామాన్య ప్రజలు మూలుగుతున్నారు. ఇలాంటి ఉక్కిరిబిక్కిరి పరిస్థితిలో, ప్రజాస్వామ్యం, శాంతి, రాజ్యాంగం, రిజర్వేషన్ మరియు లౌకికవాదం కోసం, మతపరమైన మతోన్మాదానికి, మతోన్మాదానికి, ద్వేషానికి మరియు విభజనలకు వ్యతిరేకంగా మనమందరం కలిసి మంచి భవిష్యత్తు కోసం మన గళాన్ని పెంచుదాం.హౌషహీద్ భగత్ సింగ్, అష్ఫాఖుల్లా, బిస్మిల్ మరియు ప్రీతిలతా వడ్డేదార్‌ల అమరవీ–రుల ఉమ్మడి వారసత్వాన్ని గుర్తుచేసుకుంటూ అమరవీరులకు మ–రోసారి నివాళులర్పిద్దాం. సంఘీ మనువాది ఫాసిస్ట్ శక్తులను, కార్పొరేట్ సంస్థలకు చెందిన పెద్దలు మరియు సాధారణ శత్రువులను పెకిలించి వేయడానికి సన్నద్ధం అవుదాం.ఇందుకోసం ప్రజలు మార్చి 10వ తేదీన నాగ్‌పూర్‌లో నిర్వహించే అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక ప్రజా సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు మనస్ఫూర్తిగా సహకరించాలని మీ అందరికి విజ్ఞప్తి చేస్తున్నాము. విప్లవాభినందనలతో మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్.

# ఓట్లు కోసం రోడ్డుపై పాట్లు పడుతున్న రాజకీయ నాయకులు

బాపట్ల జిల్లా చీరాల పల్నాడు వార్త ప్రతినిధి :బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురు పాలెం గ్రామంలో చీరాల నుండి బాపట్ల వైపు వెళ్లే మెయిన్ రోడ్డు అధ్వానంగా తయారై మూడు సంవత్సరాలు అవుతుంది పట్టించుకోనే నాధుడే లేడు . మూడు సంవత్సరాల నుంచి పట్టించుకోని నాయకులు, అధికారులు. మరో రెండు నెలలులో ఎన్నికలు జరగనున్న రాజకీయ నాయకులకు అధికారులకు కళ్ళు ఇప్పుడు బాగా కనిపిస్తాయి ఈ సమయంలో ప్రజల పై ప్రేమ అధికమై ఈపురుపాలెం మెయిన్ రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. చీరాల మండలంలో ఇదేవిధంగా పనులు జరుగుతున్నాయి ఈ మరమ్మత్తులు మహా అయితే ఐదు ఆరు నెలల లోపే మళ్ళీ అద్వానంగా తయారైపోతాయి దీని పై చర్య తీసుకుని రోడ్డు మంచిగా వేయించాలని స్థానికులు కోరుకుంటున్నాను. గతంలో ఈపురు పాలెం గ్రామ ప్రజలు ఎన్ని రకాలుగా అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని నాయకులు ,అధికారులు ఎన్నికల ముందు రోడ్లు మరమ్మత్తులు చేయటం వల్ల వరిగేదేమీ రాజకీయ నాయకులకు మాత్రమే ఉపయోగపడుతుంది రోడ్డు మరమ్మతులు చేసి ఓట్లు అడగాలని ఉద్దేశంతో ఎన్నికల ముందు రోడ్లు మరమ్మత్తులు చేస్తున్నారు. కనుక ఉన్నత అధికారులు చర్య తీసుకొని రోడ్లు మరమ్మత్తులు కాకుండా మంచిగా రోడ్డు వేస్తే నాలుగు



సంవత్సరాలు రోడ్డు పడకుండా ఉంటుంది అదేంటో నాలుగున్నర సంవత్సరాలు రాజకీయ నాయకులకు, అధికారులకు ప్రజలు గుర–్తుకురారు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఇలా మరమ్మత్తులు పనులు చేస్తున్నారు కనుక ప్రజలు ఈ విషయాన్ని గమనించి సరైన నాయకులను ఎన్నుకోవాలి.

# పాశం సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసిన గూడూరు రెండవ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు





గూడూరు, వాస్తవ తెలంగాణ:తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎంపికైన సందర్భంగా గూడూరు రెండవ పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మరియు ఎండి అబ్దుల్ రహీం ల ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి ఆయనను పూలమాలలతో ,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజాపక్షాన పని చేస్తూ గూడూరు నియోజకవర్గంలో గతంలో రెండు వేల కోట్ల పైగా నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశాడని స్థానికుడైన సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గెలిచినా, ఓడినా ప్రజా సమస్యలపై స్పందించే ఏకైక నాయకుడిని, ఇట్లాంటి నాయకుడిని మరల ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా అయినా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ రహీం, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, మహిళా నేతలు సరస్వతమ్మ, సంపూర్ణమ్మ, పర్వీన్, సుమతి, నాయకులు పరమేశ్వర గౌడ్, సుధాకర్ రాజు , జనార్ధన్, నూనె వాసు, అన్నంగి సుధాకర్, నాలో మధు సూధన్ , కళ్యాణ్, వినయ్, మోరా మురళి, పురుషోత్తం, హరిబాబు, చాంద్ భాషా,చక్రవర్తి, చంద్రయ్య, ఆరీఫ్, బుజ్జా వెంకట సుబ్బయ్య, లల్లు ప్రసాద్ యాదవ్, రామయ్య , నాగభూషణం, పలువురు కార్యకర్తలు

# ఆలూరు నియోజకవర్గం పరిధిలోని దేవనకొండ మండలం వైసిపి జడ్పిటిసి కిట్టు మండల కన్వీనర్ మల్లి, తమ అనుచరలతో వైసిపి పార్టీకి రాజీనామా చేశారు.

ఆలూరు ఫిబ్రవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గం పరిధిలోని దేవనకొండ మండలం జడ్పిటిసి వడ్డే కిట్టు, మరియు దేవనకొండ మండలం వైసీపీ కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపీటీసీలు జిల్లా సహాయ కార్యదర్శి, మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున ఆలూరు రోడ్డు భవనాల అతిథిగృహం చేరుకొని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బహిరంగంగా తాము వైయస్సార్సీపి పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం జడ్పిటిసి కిట్టు మండల కన్వీనర్ మల్లి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మేము వైసీపీ పార్టీలో కొనసాగుతున్న మా నాయకుడు జయరాం ఏ పార్టీలో ఉంటే మేము ఆ పార్టీలోనే ఉంటాం, మా బొందలో ప్రాణం ఉన్నంతవరకు మా నాయకుడు గుమ్మనూరు జయరాం వెంటే ఉంటాం అని వారన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాలు వైసిపి పార్టీ తరఫున గుబునూరు జయరాం విజయం సాధించి ఐదు సంవత్సరాలు మంత్రివర్గంలో కొనసాగి నియోజకవర్గ ప్రజలకు అండ దండగా ఉంటూ వైసిపి పార్టీని బలోపేతం చేశారని అన్నారు. అలాంటి నమ్మకమైన వ్యక్తికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలూరు నియోజకవర్గం వైసీపీ టికెట్ ఇవ్వకుండా ముందు వచ్చిన చెవులు కన్నా వెనక వచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు ప్రజలతో ఓట్లు వేయించుకోకుండా ప్రతిపక్షాలను బెదిరించి ఏకగ్రీవంగా చెప్పగిరి జడ్పిటిసిగా ఎన్నికైన విరుపాక్షికి వైసీపీ టికెట్ కేటాయించడంతో మా నాయకుడు గుమ్మనూరు జయరాం అవమానం పొందాలని వారు అన్నారు. విరుపాక్షి చిప్పగిరి జెడ్పిటిసి గా ఏకగ్రీవం కావడానికి శక్తివంచన లేకుండా గమ్మనూరు జయరాం కాపాడి విరుపాక్షిని జడ్పిటిసి గా ఏకగ్రీవం చేసినందుకు తిన్న ఇంట వాసాలు లెక్కపెట్టే మాదిరిగా రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన గుమ్మనూరు జయరామ్ కి పంగనామాలు పెట్టిన విరుపాక్షి కి ఆలూరు నియోజకవర్గం టికెట్ ఇచ్చి ముఖ్యమంత్రిపై జయరాంకున్న విశ్వాసాన్ని కోల్పోయారని వారన్నారు. ప్రస్తుత ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి విరుపాక్షి తనకు ఇన్చార్జిగా బాధ్యతలు ముఖ్యమంత్రి అప్పగించినప్పటి నుండి ఇప్పటివరకు మాతో సంప్రదింపులుగాని తన దూతలతో మాకు సమాచారం గానీ పంపలేదు అలాంటప్పుడు ఆ పార్టీకి మా సేవలు అవసరం లేదేమో అని భావించాము అందుకే మా నాయకుడు జయరామ్ ఎక్కడుంటే మేము అక్కడ ఉంటామని నిర్ణయం తీసుకున్నాం మంగళవారంరోజు దేవనకొండ మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు,







అభిమానులుమనస్థాపన చెంది వైసీపీ పార్టీకి బహిరంగంగా రాజీనామాలు సమర్పించామని వారన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలూరు నియోజకవర్గంలో జరుగుతున్న వైసీపీ నాయకుల రాజీనామాలను చూసి నియోజకవర్గ ఇన్చార్జ్ విరుపాక్షికి పార్టీని దూరం చేసుకోవద్దు ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు నడవాలని ముఖ్యమంత్రి సూచిస్తే బాగుంటుందని వారన్నారు. ఏది ఏమైనా మేమంతా మా నాయకుడు గుమ్మలూరు జయరాం వెంటనే ఉంటాము అని వారు ముక్కు మడిగా బహిరంగ రాజీనామా సమర్పించి మాట్లాడారు. బుధవారం రోజు కూడా 30 నుండి 50 మంది వరకు ముఖ్య నాయకులు రాజీనామా చేసే సూచనలు ఉన్నాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండలం వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆలూరు మండలం నాయకులు పాల్గొన్నారు.

# "పేదల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సేవలు అభినందనీయం:"

**ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర. జయ రావు.**

**ఏలూరులోని బిషప్ హౌస్ లో బిషప్ జయరావు ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్. బాలస్వామి.**

ఏలూరు,ఫిబ్రవరి27 వాస్తవ తెలంగాణ న్యూస్ : పేదల జీవితాల్లో ఆనందాలు అందించటంలో ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని, రాష్ట్రంలోని పేద మధ్యతరగతి వర్గాలకు విద్య వైద్యము సహా పలు రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అందిస్తున్న సేవలు తీరు ఎంతో అభినందనీయం అని రోమన్ కతొలిక పీఠం ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావ్ పొలిమేర తెలిపారు.ఏలూరు విద్యానగర్ లోని బిషప్ హౌస్ లో మంగళవారం ఉదయం బిషప్ జయరావ్ ను రాష్ట్ర ప్రభుత్వానికి క్రిస్టియన్ వ్యవహారాలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖల సలహాదారు డా. బాలస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ అగ్ర పీఠాధిపతిగా అదనపు భాధ్యతలు స్వీకరించనున్న ఏలూరు బిషప్ జయరావ్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా పేద,



మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస–్తున్న కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్, ఫాదర్ బాబు జార్జ్, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియెల్, ఫాదర్ రాజు, ఫాదర్ బాల, ఫాదర్ మైకేల్, ఫాదర్ స్టీవెన్ థామస్ సహా పలువురు గురువులు పాల్గొన్నారు..

# సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలి

**ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్**

ఏలూరు,ఫిబ్రవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా చేపట్టిన అన్ని కార్యక్రమాలు అధికారులు సమర్ధవంతంగా అమలు చేసి లక్షితప్రయోజనాలను ప్రజలకు సమగ్రంగా చేరేలా చూడాలని ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపి కోటగిరి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పధకాల అమలుపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్న తీరు, ప్రగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న ఆరోగ్య, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సమగ్రంగా అందేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషిచేయాలన్నారు. ఎర్రకాలువ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కు సంబంధించి వాల్స్ రిపేర్, అధనపు గేట్ల అమరిక, జంగిల్ క్లియ–రెన్స్ వంటి పనులు చేపట్టేందుకు జనవనరుల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు రైల్వే స్టేషన్ లో వందేబారత్ రైలు నిలుపుదల విషయంపై ఇప్పటికే ఢిల్లీలోని రైల్వేబోర్డ్ చైర్మన్ ను కోరడం జరిగిందని ఈ విషయంపై సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన మంత్రి పసల భీమా యోజన–వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా కింద 2022 ఖరీఫ్ లో 3వేల 622 మంది రైతులకు రూ. 2.41 కోట్లు, 2023 ఖరీఫ్ లో 5 వేల 964 మంది రైతులకు రూ. 10.65 కోట్లు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో 10 వేల 842 భూసార పరీక్షా కార్డులు పంపిణీ చేశారన్నారు. ప్రధాన మంత్రి ఉజ్వలయోజన కింద వికసిత్ సంకల్ప భారత్ యాత్రలో 16 వేల గ్యాస్ కనెక్షన్లతోపాటు కొత్తగా 22 వేలు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారన్నారు. జిల్లాలో ఇంతవరకు 3.72 లక్షల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారన్నారు. జిల్లాలోప్రతి నెలా 2,72,843 మందికి రూ. 81.502 కోట్లు పెన్షన్లుగా అందించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో వృత్తి నైపుణ్య కార్యక్రమాలు మరింత ముమ్మరం చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు




కల్పించడంపై ప్రధాన దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాలో ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని సమీక్షించారు. ఎంపి ల్యాడ్స్ నిధులతో జిల్లాలో మంజూరు చేసిన వివిధ నిర్మాణ అభివృద్ధి పనులను రానున్న రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆయన కోరారు. జిల్లాలో గృహనిర్మాణం, స్వామిత, మధ్యాహ్నం భోజన పథకం అమలు, శానిటేషన్, నూట్రిషన్, అంశాలపై ఆయన సమీక్షించారు.జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధిహామీకి సంబంధించి పాత పనులన్నింటిని వేగవంతంగా పూర్తిచేయాలని అందుకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ రెండు రోజుల్లో అప్ లోడ్ చేయాలని పంచాయితీరాజ్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. బిల్లులుచెల్లింపులు జరుగుతున్నందున ఎటువంటి జాప్యం లేకుండా సంబంధిత పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఎంపి ల్యాడ్స్ తో చేపట్టిన పనులకు సంబందించి అగ్రిమెంట్ పిరియడ్ లోపు పూర్తి చేసేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఎటువంటి గడువుకు ఆస్కారం ఇవ్వరాదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ఉజ్వలయోజన కింద గ్యాస్ కనెక్షన్ల పంపిణీ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ అంశాలపై సంబంధిత అధికారులనుండి సమాచారం రాబట్టారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, దిశ కమిటీ సభ్యులు ఉంగుటూరు ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, చింతలపూడి ఎంపిపి డా. బి. రాంబాబు, కైకలూరు సర్పంచ్ వి. వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028